ఈనాడు
వరంగల్
సోమవారం సెప్టెంబరు 30, 2024

ముగ్గురు విద్యార్థులు.. ఇద్దరు ఉపాధ్యాయులు

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తెట్టెకుంట తండా(ఇటీవల గ్రామ పంచాయతీగా ప్రకటించారు) ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు ఉండగా.. ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. 2019-20 విద్యా సంవత్సరంలో సుమారు 22 మంది విద్యార్థులు ఉండటంతో ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించారు. గత విద్యా సంవత్సరంలో పిల్లల సంఖ్య 13 మందికి చేరగా.. ఈ ఏడాది ముగ్గురు మాత్రమే ఉన్నారు. అందులో ఇద్దరు మాత్రమే హాజరవుతున్నారు. ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు అనారోగ్య సమస్యలతో 10 రోజులుగా సెలవులో ఉన్నారు. కేవలం ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే వచ్చి ఇద్దరు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. తండాలో ప్రాథమిక స్థాయి విద్యార్థులు సుమారు 30 మంది వరకు ఉండగా.. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. భవనం బాగు చేసి బడిని కాపాడాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రాయపర్తి(వర్ధన్నపేట)

భద్రకాళికి ‘ఈట్-రైట్’ ధ్రువపత్రం

రంగంపేట, న్యూస్‌టుడే: శ్రీభద్రకాళి దేవస్థానానికి రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సంస్థ ‘ఈట్-రైట్’ ధ్రువపత్రం జారీ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా దానిని ప్రదానం చేయనున్నారు. అయిదు రోజుల క్రితం జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారి భద్రకాళి ఆలయంలో తయారు చేసిన ప్రసాదాల నమూనాలు తీసుకెళ్లి, హైదరాబాద్‌లోని ప్రయోగశాలలో పరీక్షలు చేయించారు. నాణ్యతా ప్రమాణాలు బాగుండటంతో ‘ఈట్- రైట్’ ధ్రువపత్రం అందించారు. ఇది 2024 ఫిబ్రవరి నుంచి 2026 ఫిబ్రవరి వరకు వర్తించనుంది.

క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

బెలూన్లు ఎగురవేసి టోర్నీని ప్రారంభిస్తున్న కేయూ రిజిస్ట్రార్ పి. మల్లారెడ్డి, కిట్స్ ప్రిన్సిపల్ కె.అశోక్‌రెడ్డి, పి.రమేశ్‌రెడ్డి తదితరులు

భీమారం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుల్లో రాణిస్తూనే క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కాకతీయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కేయూ పరిధిలోని అంతర్ కళాశాలల పురుషుల రెండ్రోజుల క్రీడా పోటీలు ఆదివారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ప్రారంభం అయ్యాయి. రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 34 కళాశాలల నుంచి 800 మంది క్రీడాకారులు హాజరయ్యారు. టేబుల్ టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ప్రొఫెసర్ వై.వెంకయ్య, కిట్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ పింగిలి రమేశ్‌రెడ్డి, కేయూ ఫిజికల్ డైరెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న, ఏటీబీటీ ప్రసాద్, కె.సునీల్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, వెంకటస్వామి, మహేశ్, నాగరాజు, డి.ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలను రక్షించే ప్రక్రియ సీపీఆర్

సీపీఆర్ చేస్తున్న ఎంపీ డా. కడియం కావ్య, చిత్రంలో వైద్యాధికారులు

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: శ్వాస, హృదయ స్పందన ఆగిపోయినప్పుడు అత్యవసరంగా ప్రాణాలను రక్షించే ప్రక్రియపై సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసక్సిటేషన్-ఛాతీ మర్దన)పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలోని ఎన్ఆర్ఐ భవన్‌లో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీపీఆర్‌పై కమ్యూనిటీ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

● అనంతరం మరో అతిథి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సీపీఆర్‌పై అన్నివర్గాల ప్రజలకు అవగాహన కల్పించిన శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. రామాక శ్రీనివాస్‌ను అభినందించారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 7గంటల వరకు సీపీఆర్, డిఫిబ్రిలేటర్(షాకింగ్)లపై వాకర్స్, పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, నర్సింగ్ విద్యార్థులు, పోలీసు, సాధారణ ప్రజలకు అవగాహన కల్పించారు. సమర్థంగా సీపీఆర్ నిర్వహించిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.కాజీపేట వెంకటరమణ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా.అన్వర్‌మియా, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వరంగల్ శాఖ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డా.వడ్డె రవీందర్, ప్రాంతీయ సమన్వయకర్త కిషన్, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సదానందం, నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు.

కలెక్టరేట్‌లో నేడు ప్రజావాణి

వరంగల్ కలెక్టరేట్, కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా పాలనాధికారి డా.సత్యశారద ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరంగల్ మహా నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కమిషనర్ డా.అశ్విని తానాజీ తెలిపారు.

వాహనాలు ఇలా.. అంబులెన్స్ వెళ్లేది ఎలా?



వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని పిల్లల విభాగం ముందు ఇష్టారాజ్యంగా ద్విచక్ర వాహనాలు నిలుపుతున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న నవజాత శిశువులను తీసుకొచ్చే అంబులెన్స్‌లకు దారి లేకుండా పోతోంది. దీంతో రోడ్డుపై అంబులెన్సు నిలిపి, పిల్లలను వార్డులోకి తీసుకెళ్లాల్సి వస్తోంది. ఈ విభాగంలోనే నెలలు నిండని, ఉమ్మనీరు మింగిన పిల్లలు, కామెర్లు ఇతర శ్వాసకోశ వ్యాధులు, పుట్టకతో అనారోగ్యంతో ఉన్న చిన్నారులకు చికిత్స అందించే నవజాత శిశువు సంరక్షణ కేంద్రం ఉంది. పిల్లల అత్యవసర విభాగం సైతం ఇక్కడే ఉంటుంది. ఉత్తర తెలంగాణలోని వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి అత్యవసర బాధిత పిల్లలను ఇక్కడికి తీసుకువస్తుంటారు. అలాంటి అత్యవసర విభాగం ముందు ద్విచక్ర వాహనాల పార్కింగ్ వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు తక్షణం స్పందించి, తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, ఎంజీఎం ఆసుపత్రి

పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ తోట రమాదేవి - క్రిష్ణ మేకల గారు
ఉపాధ్యాయురాలు, SGT, UPS రాజపల్లి, నర్సంపేట
ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలందించి, ఎంతోమంది విద్యార్థులను కార్యదీక్షతో తీర్చిదిద్ది ఉన్నతాధికారుల ప్రశంసలను పొందిన మా అమ్మ శ్రీమతి & శ్రీ తోట రమాదేవి క్రిష్ణ మేకల గారు మమ్మల్ని ఉన్నతులుగా తీర్చిదిద్ది, మాకు మార్గదర్శకులుగా నిలిచి నేడు పదవీ విరమణ చేయుచున్న శుభసందర్భంగా వారికివే మా హృదయ పూర్వక శుభాకాంక్షలు...

కొడుకు- కోడలు:
మేకల సాయిజయంత్-శైలజ
Engineer (PUNE) Pharm.D
మరిది-తోటికోడలు: మేకల విష్ణుకాంత్-శ్రీదేవి
B.Tech. B.Com., B.Ed.
అన్న-వదినలు: తోట రాజేంద్రప్రసాద్-శ్రీలత
EX.ZPTC, AMC (HUZ), కౌన్సిలర్ (HUZ)
తోట ప్రదీప్‌కుమార్-మంజుల
Advocate, LL.M B.A.,(LL.B)
Dr. తోట వేణుగోపాల్-హరిత
B.A.M.S., (OSM) M.A., B.Ed.
తోట ప్రవీణ్‌కుమార్-నివేదిత
Engineer (Quatar) Interior Design(JNTU)
అక్క-బావ:
శ్రీమతి తాళ్ళ ఉమాదేవి- కీ॥శే॥ సంజీవయ్య
Ex-Corporator (WMC)
కూతుర్లు-అల్లుండ్లు: లేదాళ్ళ శ్వేత-హరిక్రిష్ణ
(SWE) SWE (TCS)
రానగాల శ్రావణి-సుమన్
M.Pharmacy (Ph.D)(KU) MS(London)
ఆడబిడ్డ: శశికాంతం-కీ॥శే॥ లింగయ్య
అమ్మ: తోట తులసిబాయి

బంధువులు:
శ్రీమతి & శ్రీ తాళ్ళ రజనీకాంత్ SWE (USA)
శ్రీమతి & శ్రీ శ్రీకాంత్ (USA)
శ్రీమతి & శ్రీ రావుల నీలిమాదేవి Principal
శ్రీమతి & శ్రీ తోట రాజ్‌ప్రణీత్ (SWE)
శ్రీమతి & శ్రీ రాజాప్రత్యూష్ SWE (USA)
శ్రీమతి & శ్రీ K. సింధూరి SWE (USA)
శ్రీమతి & శ్రీ M. ప్రియాంక M.Tech(USA)
తోట ప్రణయ్‌కుమార్ B.Tech.
Dr. తోట రోహిత్ Sr. Scientist (SWIS)
Dr. తోట విక్రాంత్ MD (Gen. Med)
Dr. తోట ప్రవళిక (MD) (Gen. Med)
Dr. తోట సాయి ప్రతీక్ MBBS
శ్రీమతి & శ్రీ మేకల రిషికాంత్ SWE
శ్రీమతి & శ్రీ జ్యోతి SWE (London)
CH. సౌమ్య SWE
శ్రీమతి & శ్రీ Dr. సుశ్మ MDS(London)

పదవీ విరమణ
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ బందెల రాజన్‌బాబు-జయలక్ష్మి
SI of Police, PTC, Warangal Cell: 9440027826
40 సం॥లు వృత్తి ధర్మాన్ని నీతి నిజాయితీలతో నిర్వర్తించి, తేది: 30-09-2024 రోజు పదవీ విరమణ చేయుచున్న మా నాన్న గారికి శుభాకాంక్షలు...
వారి శేష జీవితము ఆయురారోగ్యములు, సుఖసంతోషాలతో సాగిపోవాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
కుమార్తెలు -అలుల్లు
కుమారుడు
మనుమలు
మనోజ్
హర్షిత్
ప్రితేష్

పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ వడ్లూరి గంగరాజు-లక్ష్మి గార్లు
AAE, TRE-TGNPDCL, Hanamkonda
గత 34 సం||లుగా విద్యుత్ శాఖలో వివిధ హోదాలలో ఎనలేని సేవలందించి అందరి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న మా నాన్న శ్రీ వడ్లూరి గంగరాజు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు..
వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ..
కొడుకు - కోడలు
వడ్లూరి అనిల్ కుమార్-షర్మిల
మనవలు
"ధృవాన్ష్, రోహన్ష్
కొడుకు - కోడలు
వడ్లూరి సునిల్ కుమార్-అరుంధతి
కూతురు
వడ్లూరి అనూష

A New MRF Tyre Showroom comes to Warangal
With Automatic Tyre Changing Facility
MRF
ANR TYRES
MRF EXCLUSIVE SHOWROOM
SHAMBUNIPET, WARANGAL-KHAMMAM HIGHWAY
An exclusive MRF Tyre Showroom opens today in Warangal bringing to the motorists of Warangal a new concept in tyre shopping. A showroom fully stocked with the entire range of your favourite MRF Tyres and Tubes. So don't hesitate. Whenever you need tyres, just drive over to ANR Tyres for instant service.
INAUGURATION TODAY 11:30 AM
ANR TYRES
19-11-280/1/A, Shambunipet,
Warangal-Khammam Highway,
Warangal,
District Warangal,
Telangana - 506 002.
Mobile: 99633 53368
MRF TYRES
Tyres with Muscle
For Dealership Requests, please send an email to write2us@mrftyres.com
www.mrftyres.com | /mrfcorporate | /MRFWorldwide | /mrfcorporate

మన హన్మకొండ, మహబూబాబాద్ & పరకాల్ లో
DUSSEHRA
MAHOTSAVA
సద్దుల బతుకమ్మ మరియు దసరా ఆఫర్స్
ప్రతి ₹500 కొనుగోలు పై లక్కీ డ్రా కూపన్ పొందండి
TVS Star city
Ex showroom price
₹63,000/- only
ప్రతి ఊరిలో ఒక 'బైక్' 'బంపర్ డ్రా' లో గెలుచుకునే అవకాశం
*T&C APPLY
FROM SEPTEMBER 23RD TO OCTOBER 11TH
కాసం ఫ్యాషన్ లో దసరా షాపింగ్ చెయ్యండి
గెలుచుకోండి అద్భుతమయిన TVS స్టార్ సిటీ బైక్ బహుమతిగా
KASAM
FASHIONS
WE ❤ FASHION & FASHION AT KASAM
SAREES | KIDS | WOMENS | MENS | GHAGRAS
SUITING & SHIRTING
HANNAMKONDA | PARKAL | SHADNAGAR | BHADRACHALAM | JAMMIKUNTA | SADASHIVPET
VIKARABAD | MAHABUBABAD | PALWANCHA | SHANKARPALLY | GADWAL | JAGGAIAPET

(c) eenadu

మత్తులో 'ముంచుతా'.. జీవితాలు కూల్చుతా!

గంజాయి
మహమ్మారి
దురాగతమిది..

నేను గంజాయిని.. సమాజాన్ని పీడిస్తున్న మహమ్మారిని.. ఒకప్పుడు పెద్ద నగరాల్లో.. పట్టణాల్లో నా ఉనికి ఉండేది.. ఇప్పుడు పల్లెలకూ పాకాను.. పిల్లలు, యువకులే కాదు.. అమ్మాయిలూ నాకు దాసోహం అవుతున్నారు. ఇదే అదనుగా వారిని బానిసలుగా మార్చేస్తున్నాను. నా 'మత్తు'లో ముంచి.. విలువైన జీవితాలను చిత్తు చేస్తున్నాను.. అనారోగ్యం బారినపడి.. జైలుపాలైన వారి సంబంధీకులు నిత్యం క్షోభ అనుభవిస్తున్నారు. ఇంతకూ నాలో ఏం ఉంటుందని అనుకుంటున్నారా..? మత్తును కలిగించే టెట్రా హైడ్రోకన్నాబినాల్ (టీహెచ్‌సీ) అనే రసాయన ప్రభావమే కారణం.. మైకంలో ముంచి.. విచక్షణ కోల్పోయేలా చేస్తాను.

నాకెన్నో రూపాలు : అక్రమార్కులు నన్ను అంగట్లో పెట్టి జేబులు నింపుకొంటున్నారు.. ఎండిన ఆకు రూపంలో విక్రయిస్తే పట్టుబడతామని నాకు యాష్ ఆయిల్, చాక్లెట్ల రూపాన్ని తీసుకొచ్చారు. నాకు భిన్నరూపాలు, మార్గాలు ఉండటంతో పోలీసులూ ఏం చేయలేకపోతున్నారు. ఆంధ్రా- ఒడిశా సరిహద్దు నుంచి భద్రాచలం మీదుగా ఉమ్మడి వరంగల్‌లో ప్రవేశిస్తున్నా.. మరి నన్ను తరిమికొడతారా..? దాసోహం అవుతారా..? అనేది మీ చేతుల్లోనే ఉంది.

ఇలాంటి దారుణాలెన్నో..!

ఈనాడు, మహబూబాబాద్ -న్యూస్‌టుడే, వరంగల్ క్రైం, కాటారం (భూపాలపల్లి జిల్లా)

- భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో ఇద్దరు యువకులు గంజాయికి బానిసై నేరాలు చేసేందుకు అలవాటుపడ్డారు. మత్తులో పలువురిపై దాడి చేయడంతో జైలు పాలయ్యారు. కుటుంబ సభ్యులు కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టపోయారు.
- ఇదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు గంజాయికి బానిసై మానసిక పరిస్థితి బాగోలేక పిచ్చిగా ప్రవర్తించేవాడు. కుటుంబ సభ్యులు మానసిక వైద్య నిపుణుడి వద్ద చికిత్స అందించారు. రూ.వేలల్లో ఖర్చయింది.
- భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని పేద కుటుంబానికి చెందిన కుమారుడు ఎదిగి ఆసరాగా ఉంటాడనుకుంటే గంజాయికి బానిసై.. రవాణా చేస్తుండగా.. ఇటీవల పోలీసులకు చిక్కి జైలుపాలయ్యాడు. కుటుంబం మానసిక క్షోభ అనుభవిస్తోంది.

ప్రభావం ఇలా..

గంజాయి మానవ శరీరంలోని వివిధ అవయవాలపై ప్రభావం చూపుతుందని భూపాలపల్లి వైద్య కళాశాల సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్ వివరించారు..



- **మెదడు :** తరచూ ఎక్కువ మోతాదులో తీసుకుంటే నాడీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది. పిచ్చిపిచ్చిగా ప్రవరిస్తుంటారు. తెలియని ఆతృత, భయం కలిగి ఉంటారు. ఇంద్రియాలు ఆధీనంలో ఉండవు.
- **దృష్టిలోపం :** అతిగా తీసుకోవడంతో కళ్లు ఎర్రగా కనిపిస్తాయి. దృష్టి లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది.
- **గుండె :** హృదయ స్పందన రేటు, రక్త పోటు పెరుగుతుంది. గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువ.
- **ఊపిరితిత్తులు :** ఊపిరితిత్తులు దెబ్బతింటాయి. శ్వాసకోశ సమస్యలు ఎదురవుతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది.

2024(ఇప్పటివరకు)లో పట్టుకున్న గంజాయి వివరాలు

వరంగల్ కమిషనరేట్	850.000	2,75,00,000	101
మహబూబాబాద్	485.198	1,21,43,325	20
భూపాలపల్లి	25.000	6,25,000	25
ములుగు	38.473	9,58,317	11

● పోలీస్ విభాగం ● పట్టుకున్న గంజాయి(కిలోల్లో) ● విలువ(రూ.లక్షల్లో) ● నమోదుచేసిన కేసులు

క్వింటాళ్లలో రాక..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు 2023లో రూ.4.14 కోట్ల విలువచేసే 20 క్వింటాళ్ల గంజాయి పట్టుకొని 103 కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి రూ.4.12 కోట్ల విలువైన 13 క్వింటాళ్ల గంజాయి స్వాధీనం చేసుకొని 157 కేసులు నమోదు చేశారు. అత్యధికంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్, మహబూబాబాద్ జిల్లాలోనే పట్టుబడింది.

నిరంతరం నిఘా..

- అంబర్ కిశోర్ ఝా, సీపీ, వరంగల్

గంజాయి రవాణా, సేవించడంపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంది. టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులతో ప్రత్యేక టీం ఏర్పాటు చేశాం. నిందితులకు శిక్షలు పడేలా సాక్ష్యాలను సేకరిస్తున్నాం. పదేపదే గంజాయి రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్టులను నమోదు చేస్తున్నాం.

ఈ మార్గం.. దుర్గంధభరితం

పున్నేలు, పంథిని శివారులో వరంగల్- ఖమ్మం ప్రధాన జాతీయ రహదారి పక్కన ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను వదిలివెళ్తున్నారు. కొందరు హోటళ్ల నిర్వాహకులు, తోపుడు బండ్లపై టిఫిన్ అమ్ముతున్న చిరు వ్యాపారులు మిగిలిన ఆహార పదార్థాలను, మాంసం వ్యాపారులు వ్యర్థాలను ఇక్కడే పారబోస్తున్నారు. వాటి నుంచి దుర్గంధం వస్తుండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, ఐనవోలు (హనుమకొండ)

నాలుగో లైను.. పనులు పరుగులు

ఒకప్పుడు రైలు పట్టాలు వేయాలంటే కార్మికులు నెలల తరపడి శ్రమించేవారు. ఇప్పుడు ఆధునిక యంత్రాలు రావడంతో పనులు పరుగులు పెడుతున్నాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి రోడ్డు నుంచి కాజీపేట ఎఫ్ క్యాబిన్ వరకు వేస్తున్న నాలుగో లైన్ పనులు చకచకా సాగుతున్నాయి. స్లీపర్లపై ముందుగానే పట్టాలు బిగించి, అత్యాధునిక క్రెయిన్-228ల సాయంతో తీసుకొచ్చి నిర్దేశిత స్థలంలో అమర్చుతున్నారు. ఎఫ్ క్యాబిన్ వద్ద ఆదివారం తీసిన చిత్రమిది.

– న్యూస్‌టుడే, కాజీపేట

పచ్చదనం విరిసింది.. ప్రకృతి మురిసింది

కనుచూపు మేర వరి పైరు. గుట్టకు పచ్చని రంగేసినట్లు చెట్లు. నేల నుంచి నింగి వరకు పచ్చదనం. ఆ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. చూసేవారికి కనువిందు చేస్తోంది. ధర్మసాగర్, వేలేరు, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల పరిధిలో విస్తరించిన ఇనుప రాతి గుట్టల ప్రకృతి రమణీయత ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తోంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో తీసిన సుందర చిత్రమిది.

– ఈనాడు, హనుమకొండ

పొలాల్లో బడి.. రాకపోకలకు దారేది?

పొలం గట్టు మీద నుంచి వస్తున్న పిల్లలు

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రాంధన్ తండా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు పొలం గట్లు, పత్తి చేన్లలో నుంచి వెళ్లాల్సి వస్తోంది. వ్యవసాయ భూముల మధ్యలో పాఠశాల ఉండటంతో ఆది నుంచి బడికి సరైన దారి లేదు. గతంలో స్థానికులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించగా.. ఒకసారి రోడ్డు వేసేందుకు కొలతలు తీసుకున్నారు. కానీ! స్థానిక రైతులు స్థలం సేకరించడానికి అంగీకరించకపోవడంతో ఏళ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. పొలాల దారిలో రాకపోకలు సాగించేటప్పుడు అప్పుడప్పుడు పాములు, తేళ్లు కనిపిస్తున్నాయని పిల్లలు భయపడుతున్నట్లు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. బడిలో 1 నుంచి 7వ తరగతి వరకు 18 మంది విద్యార్థులున్నారు. అంగన్‌వాడీ కేంద్రం సైతం ఇక్కడే ఉండటంతో గర్భిణులు, బాలింతలకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, దసరా సెలవుల్లో రోడ్డు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

– ఈనాడు, హనుమకొండ, న్యూస్‌టుడే, వర్ధన్నపేట

EENADU Classifieds

BIRTHDAY GREETINGS

3వ జన్మదిన శుభాకాంక్షలు

చి॥ శిశిర హిమాన్వి
నేడు మూడవ పుట్టినరోజు జరుపుకుంటున్న మా ముద్దుల మనుమరాలు
చి॥ శిశిర హిమాన్వికి
జన్మదిన శుభాకాంక్షలు..
తాత: దొగ్గల లింగమూర్తి
అమ్మమ్మ: దొగ్గల పద్మజ
పెద్దపిన్ని: దొగ్గల మధులిక
చిన్నపిన్ని: దొగ్గల ప్రవళిక

BUSINESS SERVICES

BUSINESS OFFER

నాటుకోళ్ల పెంపకంలో మంచి అనుభవముండి శాస్త్రీయ పద్ధతిలో పెంచుతున్న నాటుకోళ్ల వ్యాపారం పట్ల ఆసక్తి కలవారు సంప్రః ✆ 7993945852.

SAREES

మావద్ద కంచి, ఆరతి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

Maa mirrors salon Basic Beauty course only- 5000 Certification available. Address: Subedari, HNK. ✆ 9154400576, 6309415548.

WANTED

పార్లర్‌లో పనిచేయుటకు బ్యూటిషన్స్ కావలెను. & బోటిక్ నందు పనిచేయుటకు కటింగ్ మాస్టర్ కావలెను. సంప్రదించుట 9182900152, 9963886324.

EDUCATION

Software ట్రైనింగ్- కెరీర్ గైడెన్స్+ లైవ్ ప్రాజెక్ట్+ Internship ఈ నాలుగు కలిపి ఆఫర్ చేస్తుంది. మన Lifeboat Technologies. Python, ఆండ్రాయిడ్, iOS, వెబ్ ఇలా ఏదైనా మన Hanamkonda లో. Call +91 9182259795.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం గురూజీ సంజీవరాజు. భార్యాభర్తల సమస్య, ప్రేమ, పెళ్లి, ఉద్యోగం, వ్యాపారం, రియల్‌ఎస్టేట్, విదేశీయానం. కొత్త బస్టాండ్, హన్మకొండ. Ph: 9640454540

REAL ESTATE

PLOT FOR SALE

భీమారం to చింతగట్టు Main Road Facing 333 గజాల ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: సెల్: 9700721870.

JOBS

వరంగల్, ఆటోనగర్ అమరాన్ బ్యాటరీస్/ స్పేర్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్ కావలెను. సంప్రః 9393442215, 26

ఆత్మకూర్ మండలం గుడెపాడు నర్సరీ ప్రక్కన GK Mess (మన వూరి వంటలు)లో పనిచేయుటకు అనుభవం గల వంట మనుషులు (భార్యభర్తలకు ప్రాముఖ్యత) వెంటనే కావలెను. (అన్ని రకాల వంటలు టిఫిన్‌తో). cell: 9989149799.

ప్రముఖ ఆడిట్ కంపెనీలో పనిచేయుటకు లేడి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ & ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. ✆ 8790207439.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీః 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పండగ వేళ పారాహుషార్!

- గతేడాది వరంగల్‌కు చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు వాట్సప్ ద్వారా వచ్చిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. తెరిచి చూడగా తక్కువ ధరకు ద్విచక్ర వాహనం విక్రయిస్తామని చెప్పి వాహన చిత్రాన్ని పెట్టాడు. మార్కెట్ దీని ధర రూ.75 వేలు ఉంటుంది. డబ్బులు అవసరం ఉందని కేవలం రూ.25 వేలకు ఇస్తానని చెప్పాడు. దీంతో ఉద్యోగి ఆన్‌లైన్ ద్వారా రూ.25 వేలు పంపించాడు. రెండురోజుల తర్వాత అడిగితే మరో రూ.10 వేలు పంపించాలని కోరాడు. అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తర్వాత చరవాణి స్విచ్ ఆఫ్ చేశాడు.
- హనుమకొండ జిల్లాకు చెందిన ప్రైవేటు ఉద్యోగినికి అలంకరణ వస్తువులు తక్కువ ధరకు ఇస్తామని చెప్పి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సందేశం పంపించారు. తక్కువ ధరకు వస్తున్నాయని రూ.10 వేల విలువైనవి ఆర్డర్ చేశారు. తర్వాత చరవాణికి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. కొద్దిరోజుల తర్వాత పార్సిల్ వచ్చింది. తెరిచి చూడగా నాసిరకమైన వస్తువులు ఉన్నాయి.

న్యూస్‌టుడే, వరంగల్‌క్రైం(వర్ధన్నపేట)

● ఆఫర్ల విషయంలో అప్రమత్తత అవసరం

బతుకమ్మ, దసరా పండగల వేళ సైబర్ నేరగాళ్లు ఆఫర్ల ఎర వేసే ప్రమాదం ఉంది. సామాజిక మాధ్యమాల్లో తక్కువ ధరకే చరవాణులు, దుస్తులు, చేతి గడియారాలు అంటూ ఆకట్టుకునేలా ప్రకటనలు ఇస్తారు. ఆశపడి.. లింక్ క్లిక్ చేస్తే అంతే సంగతులు. ఇదంతా మోసం అని తెలుసుకునే లోపు ఖాతాలోని నగదు మాయమవుతుంది.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారి

అత్యాశకు పోతే అంతే సంగతులు..

ప్రముఖ కంపెనీలకు చెందిన లోగోలను అచ్చం వాటి మాదిరిగానే తయారు చేసి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో లింక్‌లు పంపిస్తున్నారు. వాటి గురించి తెలియకుండానే అనేక మంది వాటిని ఇతరులకు పంపిస్తుంటారు. మార్కెట్ ధర కంటే 50శాతం నుంచి 75శాతం వరకు తగ్గింపు ధరలకు ఇస్తామంటూ.. వల వేస్తారు.

- ఉదాహరణకు ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా.. అకస్మాత్తుగా ఒక ప్రకటన కనిపిస్తుంది. అందులో రూ.1500కే ఐఫోన్ అంటూ.. కింద టైం నడుస్తూ ఉంటోంది. మరికొద్ది సేపట్లో ఈ ఆఫర్ ముగుస్తుందని రాసి ఉండటంతో.. మనం ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇంతలో లింకు తెరిచి.. యూపీఐ లేదా బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేస్తే. అంతే సంగతులు. మనం తేరుకునేలోపే ఖాతా ఖాళీ అవుతుంది.

ధర తక్కువంటే ఆలోచించాల్సిందే..

సైబర్ మోసగాళ్లు భారీ డిస్కౌంట్స్ ఇస్తామని చెప్పి యాప్‌ల ద్వారా ప్రచారం చేస్తారు. మార్కెట్‌లో ఐఫోన్- 16 ధర రూ.1 లక్షకు పైగా ఉంటే దానిపై 75శాతం వరకు డిస్కౌంట్ ఇస్తామని ప్రకటనలు ఇస్తారు. ఓ యాప్‌తో పాటు ఫోన్ చిత్రాన్ని అందుబాటులో ఉంచి డబ్బులు పంపించాలని సూచిస్తారు. తక్కువ ధరకు వస్తుందని యాప్ తెరిచి కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తే మోసపోవడం ఖాయం.

ఇలా చేస్తే సురక్షితం..

ఆన్‌లైన్‌లో వివిధ కంపెనీలకు చెందిన వస్తువులను కొనుగోలు చేయాలనుకుంటే గూగుల్ ప్లేస్టోర్, ఆపిల్ ఆప్ స్టోర్స్ నుంచి యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో కంపెనీలకు చెందిన అసలైన యాప్‌లు ఉంటాయి.

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సైబర్ మోసాల వివరాలు
(జనవరి 1 నుంచి సెప్టెంబరు 15 వరకు)

నమోదైన కేసులు 134
పోయిన డబ్బులు 7.85 కోట్లు
రికవరీ చేసిన నగదు రూ. 95.25 లక్షలు

1930కి ఫిర్యాదు చేయాలి..

- సైబర్ విభాగం ఏసీపీ కె.విజయ్‌కుమార్

మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకు ఆన్‌లైన్‌లో వస్తువులు ఇస్తామంటే వాటిని ప్రజలు నమ్మొద్దు. సామాజిక మాధ్యమాల్లో లింక్‌ల ద్వారా వచ్చే యాప్‌లను ఎట్టి పరిస్థితుల్లో డౌన్‌లోడ్ చేసుకోవద్దు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలి.

వాన లేకున్నా.. వరదొచ్చే..!

రెండురోజులుగా నగరంలో వర్షం పడలేదు. అయినా వరంగల్ అండర్‌బ్రిడ్జి కిందకి వరద వచ్చి చేరుతోంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఎల్బీఆర్‌నగర్ గుడిసెవాసులకు చెందిన మురుగునీరు బ్రిడ్జి కిందకు వస్తోంది. దానికి తోడు తాగునీటి పైప్‌లైను లీకవడంతో బురదమయం అవుతోంది. ఇది చాలదన్నట్లుగా స్థానికంగా భవనం నిర్మిస్తున్న యజమాని భూగర్భ నీరంతా రోడ్డుపైకి వదులుతున్నారు. బల్దియా అధికారులు స్పందించి బ్రిడ్జి కింద వరద నీరు రాకుండా చూడాలని అండర్ రైల్వేగేటు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, శివనగర్

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

జనగామ జిల్లా లింగాలఘనపురంలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

లింగాలఘనపురం, న్యూస్‌టుడే : 'బలహీన వర్గాల రిజర్వేషన్లపై కోర్టు తీర్పు ఉంది.. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ప్రభుత్వం తప్పకుండా కులగణన చేపడుతుంది.. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని' రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. లింగాలఘనపురంలో కేజీకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, జిల్లా పాలనాధికారి రిజ్వాన్‌బాషా షేక్‌తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ కులగణనపై నిన్నమొన్న కూడా చర్చలు జరిగాయన్నారు. గతంలో మాదిరి బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పారు. జనగామ జిల్లాకు పేరు మార్పు నిర్ణయం ముఖ్యమంత్రి ఇప్పటికే చేశారన్నారు. శాసనసభ్యులం ముఖ్యమంత్రిని కలిసి జీవో వచ్చేలా చూస్తామన్నారు. దసరా పండగ లోపు గీత కార్మికుల బీమా బకాయిలు చెల్లించే బాధ్యత తీసుకుంటున్నానని చెప్పారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు కట్టుబడి ఉందన్నారు.

చెక్‌డ్యామ్‌కు కోత.. మరమ్మతులు సాగదీత!

కోతకు గురైన ప్రాంతం నుంచి దిగువకు వృథాగా పోతున్న నీరు

వర్ధన్నపేట, న్యూస్‌టుడే: వర్ధన్నపేట, ఇల్లంద గ్రామాల మధ్య ఆకేరు వాగుపై ఉన్న చెక్‌డ్యామ్ గతేడాది వచ్చిన వరదలకు కోతకు గురైంది. అప్పటి నుంచి మరమ్మతులు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైనుంచి వచ్చిన వరద వల్ల కోతకు గురైన ప్రాంతం మరింత పెరిగింది. దీంతో చెక్‌డ్యామ్‌లో చుక్కనీరు నిల్వ ఉండటం లేదు. కొన్నినెలల క్రితం చెక్‌డ్యామ్ మరమ్మతులు చేయడానికి రూ.30 లక్షల నిధుల కోసం నీటిపారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. ఇటీవల రాష్ట్రస్థాయి అధికారులు చెక్‌డ్యామ్‌ను పరిశీలించి ప్రతిపాదనల్లో పనులకు సవరణలు సూచించారు. తాగునీటితో పాటు సాగుకు ఉపయోగపడే నీరు వృథా పోతుండటంతో రైతులు, పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికుల డిమాండ్ మేరకు జడ్పీటీసీ మాజీ సభ్యుడు సారంగపాణి తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. ఈ పనులను ఇటీవల ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. కానీ! పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో నీటి వృథా కొనసాగుతోంది.

చికెన్ ధరలు

(కిలో వెల రూపాయలలో)

వెన్‌కాబ్

ఫాం:	115
రిటైల్:	137
డ్రెస్డ్:	199
స్కిన్‌లెస్:	226

రుణయాప్‌ల వేధింపులతో యువకుడి ఆత్మహత్య

అనిల్
(పాత చిత్రం)

భీమదేవరపల్లి, న్యూస్‌టుడే: రుణం చెల్లించాలంటూ యాప్‌ల నిర్వాహకుల వేధింపులతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హనుమకొండ జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్‌ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామానికి చెందిన మాడుగుల అనిల్(29) డిగ్రీ వరకు చదువుకున్నారు. వివిధ యాప్‌లు, బ్యాంకుల ద్వారా సుమారు రూ.9 లక్షల వరకు అప్పులు చేసి, ఏడాది కిందట హనుమకొండలో మొబైల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించారు. మొదట్లో వ్యాపారం బాగానే సాగినా తరవాత నష్టాలు రావడంతో మానేశాడు. రెండు నెలల కిందట స్వగ్రామంలోనే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రారంభించారు. వ్యాపారం అంతంత మాత్రంగా ఉండటం, అప్పులకు వడ్డీలు పెరుగుతుండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఇటీవల యాప్ నిర్వాహకులు అప్పు చెల్లించాలని వేధిస్తుండటంతో ఈ నెల 28న రాత్రి ములుకనూర్ రైతు వేదిక వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. యువకుడి తల్లి వినోద ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

(c) eenadu

రహదారులను విస్తరించారు.. స్తంభాలను మరిచారు

కీర్తినగర్‌కాలనీలో..

కీర్తినగర్‌కాలనీ (గీసుకొండ), న్యూస్‌టుడే: గీసుకొండ మండలం కీర్తినగర్‌కాలనీలో అంతర్గత రహదారులు ఇరుకుగా ఉండడంతో రెండేళ్ల క్రితం కార్పొరేషన్ అధికారులు రహదారులను విస్తరించి సీసీ రోడ్లు నిర్మించారు. రహదారుల మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించకపోవడంతో రాత్రివేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా గతేడాది డిసెంబరులో స్థానిక భాజపా నేత నాగరాజు ఆధ్వర్యంలో కాలనీవాసులు స్తంభాలకు రేడియం స్టిక్కర్లు అతికించారు. ఐదు రోజుల క్రితం ఓ ఆటో రహదారి మధ్యలో ఉన్న స్తంభాన్ని ఢీకొనడంతో ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. విద్యుత్తుశాఖ అధికారులు స్పందించి స్తంభాలను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

తప్పుడు ప్రచారాన్ని ఖండించిన నేతలు

కొత్తవాడ, న్యూస్‌టుడే: మంత్రి కొండా సురేఖపై తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు ఖండించారు. ఆదివారం కొత్తవాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం సిద్దిపేటలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ చెక్కులు పంపిణీ చేశారు. సిద్దిపేట, దుబ్బాకలో చేనేత సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని మంత్రి దృష్టికి ఈ సందర్భంగా ఎంపీ రఘునందర్‌రావు తీసుకొచ్చారు. ఈక్రమంలో మంత్రి సురేఖ మెడలో చేనేత నూలు దండ వేశారు. ఈ విషయాన్ని భారాసకు చెందిన సామాజిక మాధ్యమాల్లో తప్పుగా ప్రచారం చేశారని చిప్ప వెంకటేశ్వర్లు అన్నారు. దానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సంపత్, మధనయ్య, భద్రయ్య, వేణుమాధవ్, సంపత్, సాంబయ్య పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

పర్వతగిరి, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సువార్త, నాయకులు రథన్‌రావు, బీలు నాయక్, మహేంద్ర, రంగయ్య, కుమార్, కోటి, శంకర్, భాస్కర్, కనకయ్య, సంతోష్, సర్వర్, సదయ్య, రాఘవులు, సైదుల్ తదితరులు పాల్గొన్నారు.

‘విద్యారంగ కాషాయీకరణకు కుట్ర’

న్యూశాయంపేట, న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణకు కుట్ర పన్నుతోందని పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు ఆరోపించారు. హంటర్‌రోడ్డులోని ఓ కళాశాలలో ఆదివారం పీడీఎస్‌యూ వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీనపరిచి ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.7వేల కోట్లకు పైగా ఉపకార వేతనాలు బకాయి ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుత్రపు అనిల్, మిశ్రీన సుల్తాన, రాచకొండ రంజిత్‌కుమార్, మహేష్, వంశీ, అర్జున్, ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలందరూ ఐక్యంగా ఉండాలి

పర్వతగిరి, న్యూస్‌టుడే: ముస్లింలందరూ ఐక్యంగా ఉండాలని జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్ సూచించారు. మండలంలోని చింతనెక్కొండ గ్రామ మజీద్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్వర్ మాట్లాడారు. మజీద్ కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ అమీర్ పాషా, ఉపాధ్యక్షుడు షేక్ మస్తాన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ రంజాన్, కోశాధికారిగా మహ్మద్ రియాజ్ ఎన్నికయ్యారు. కుల పెద్దలు మహ్మద్ అఫ్జల్, ఇస్మాయిల్, పాషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

శ్యామల(పాతచిత్రం)

రాయపర్తి, న్యూస్‌టుడే: జీవితంపై విరక్తిచెంది వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. . మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన పిట్టల వెంకటేష్‌కు జఫర్‌గఢ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన శ్యామల(30)తో 9ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. మూడేళ్ల క్రితం వెంకటేష్ పక్షవాతం బారినపడ్డారు. దీంతో కుటుంబ పోషణ భారం శ్యామలపై పడింది. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె శనివారం మధ్యాహ్నం గడ్డిమందు తాగారు. గమనించిన స్థానికులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున ఆమె మృతిచెందారు. మృతురాలి తల్లి శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అర్ధరాత్రి జోరుగా రేషన్ దందా..!

వర్ధన్నపేట, న్యూస్‌టుడే: వర్ధన్నపేట పట్టణంలో అర్ధరాత్రి జోరుగా రేషన్ దందా కొనసాగుతోంది. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. శనివారం రాత్రి రాయితీ బియ్యం తరలిస్తున్న వాహనం స్థానిక యువకులకు కనిపించగా.. వారు అధికారులకు సమాచారం అందించారు. గమనించిన అక్రమార్కులు అధికారులు వచ్చేలోపే బియ్యాన్ని అక్కడి నుంచి తరలించారు.

దాడి ఘటనలో ఇద్దరిపై కేసు

గీసుకొండ(జాన్‌పాక), న్యూస్‌టుడే: గీసుకొండ మండలం ఆదర్శనగర్‌లో గోపగాని ప్రతాప్, బోడ ధర్మాలు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విద్యుత్తు మీటర్లను విక్రయిస్తున్నారు. దీనిపై శుంకు శ్రీకాంత్ వారిని ప్రశ్నించగా కర్రలతో దాడి చేసి కొట్టారు. శ్రీకాంత్‌కు బలమైన గాయం కావడంతో చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు.

ఖానాపురం: అశోక్‌నగర్‌కు చెందిన మహేందర్, ఆయన తమ్ముడు, తల్లిదండ్రులపై ఆదివారం తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన వెంకన్న, ఆయన కుటుంబసభ్యులు కర్రలతో దాడి చేశారు. మహేందర్ సోదరుడు సురేందర్, తల్లిదండ్రులు కొమురయ్య నీలమ్మలకు తీవ్ర గాయాలు కావడంతో నర్సంపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అడ్డు వచ్చిన మరో మహిళపై రాయి విసరడంతో గాయమైంది. ఈ మేరకు బాధితులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

క్వారీల్లో పేలుళ్లపై పోలీసులకు ఫిర్యాదు

సంగెం, న్యూస్‌టుడే: గాంధీనగర్ పరిధిలోని క్వారీల్లో పేలుళ్లు నిర్వహిస్తుండడంతో ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడుతున్నాయంటూ ఆదివారం గ్రామస్థులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దుమ్ము, ధూళితో పంట పొలాలు నాశనమవుతున్నాయని, పొలాల్లో రాళ్లు పడుతుండటంతో వ్యవసాయపనులు చేసే వారికి గాయాలవుతున్నాయన్నారు. క్వారీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నగేశ్, రవి, రాంబాబు, మధు, రాజు, శ్రీనివాస్, సాంబరాజు తదితరులు ఉన్నారు.

ఆటో చోదకులకు కౌన్సెలింగ్

పోచమ్మమైదాన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని మట్టెవాడ ఠాణా సీఐ గోపీరెడ్డి తెలిపారు. ఆదివారం పోచమ్మమైదాన్ కూడలిలో ‘విజిబుల్ పోలీసింగ్’ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గోపీరెడ్డి మాట్లాడుతూ.. ఆకతాయి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. పోచమ్మమైదాన్ సమీపంలోని ఓ బార్ వద్ద నిత్యం మద్యం మత్తులో ఉండే ఆకతాయిల వల్ల మాకు చెడ్డపేరు వస్తుందని ఆటో చోదకులు ఈ సందర్భంగా వివరించారు. ఇష్టారీతిగా ప్రవర్తించిన వ్యక్తి ఆటో చోదకుడు కాదని.. అతడితో మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

గుట్కాలు పట్టివేత

మట్టెవాడ, న్యూస్‌టుడే: నగరంలో నిషేధిత గుట్కాలు విక్రయిస్తున్న ఇద్దరిపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతేజార్‌గంజ్ ఠాణా సీఐ మచ్చ శివకుమార్ కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారంతో వరంగల్ రైల్వేస్టేషన్‌లోని ఓ దుకాణంలో తనిఖీలు చేయగా.. రూ.22,500 విలువ గల నిషేధిత గుట్కా పొట్లాలు లభించాయి. విష్ణు అనే వ్యక్తి గుట్కా ప్యాకెట్లను పిన్నవారివీధిలోని హేమరామ్ చౌదరి కిరాణా దుకాణం నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిపాడు. గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మానసిక ఒత్తిడితోనే గుండె జబ్బులు

కేఎంసీలో కేకు కోస్తున్న ఎంజీఎం సూపరింటెండెంట్ డా.మురళి, ప్రిన్సిపల్ డా.రాంకుమార్‌రెడ్డి, కార్డియాలజీ వైద్యులు

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: గుండె సంబంధిత వ్యాధుల బారినపడకుండా జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.చిలుక మురళి పేర్కొన్నారు. ఆదివారం కేఎంసీ(కాకతీయ వైద్య కళాశాల)లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగాధిపతి డా.మమతారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ హృదయ దినోత్సవంలో ప్రిన్సిపల్ డా.రాంకుమార్‌రెడ్డితో కలిసి ఆయన కేకు కోశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా.మురళి మాట్లాడుతూ.. ఒత్తిడితో కూడిన జీవనం వల్లే గుండె జబ్బులు వస్తున్నాయన్నారు. నిత్య జీవితంలో వ్యాయామం, సైక్లింగ్, ధ్యానం వంటి అలవాట్లు చేసుకోవాలన్నారు. కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రాంరెడ్డి, వైద్యులు డా.సృజన్, డా.రితీష్, ఆర్ఎంవో డా.రోషన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఆదివారం నగర శివారులోని మొగిలిచర్ల క్రికెట్ మైదానంలో వరంగల్, మెదక్ జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వరంగల్ జట్టు 49.2 ఓవర్లలో 219 పరుగులు చేసింది. జట్టులో వితేష్ 31 పరుగులు(3 వికెట్లు), రిష్యాంత్ 31 పరుగులు(3 వికెట్లు) తీశారు. ఛేదనకు దిగిన మెదక్ జట్టు 29.4 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ అయ్యింది. కోమటిపల్లి మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్ అబ్దుల్ రఫే 71 పరుగులతో రాణించాడు. ఛేదనలో బ్యాటింగ్‌కు దిగిన నల్గొండ జట్టు 32 ఓవర్లలో 98 పరుగులకే ఆలౌట్ అయ్యింది. పూల్ ‘ఏ’లో లీగ్ పోటీల్లో మహబూబ్‌నగర్ ముందంజలో ఉందని వరంగల్ క్రికెట్ సంఘం కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి మ్యాచ్‌లు: కోమటిపల్లి మైదానంలో వరంగల్ × నల్గొండ జట్లు, మొగిలిచర్లలో మహబూబ్‌నగర్ × మెదక్ జట్ల మ్యాచ్

ఎవరు ఆ వింగ్ అధికారి?

కార్పొరేషన్, న్యూస్‌టుడే: గ్రేటర్ వరంగల్‌లో ఓ వింగ్ అధికారి హవా నడుస్తోంది. ఇతర విభాగాల్లో తలదూర్చి కొందరు అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. పాలకవర్గం పెద్దలు, ఉన్నతాధికారి వద్ద ఏ పనైనా చేయిస్తానని సదరు వింగ్ అధికారి చెబుతున్నట్లుగా తెలిసింది. అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల్లో కీలకపాత్ర వహిస్తున్నారని కొందరు సివిల్ గుత్తేదారులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా కొత్తగా కొనుగోలు చేయాలనుకుంటున్న వాహనాల ఏజెన్సీలతో ముందస్తుగానే పర్సంటేజీల విషయం మాట్లాడినట్లు తెలిసింది. ఎవరా వింగ్ అధికారి?, ఏయే విభాగాల్లో చక్రం తిప్పుతున్నారనే దానిపై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

వరంగల్ రిజిస్ట్రారుగా ఫణిదర్

కాజీపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ రిజిస్ట్రార్‌గా ఫణిదర్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ శాఖలో జరిగిన బదిలీల్లో అక్రమాలు జరిగాయనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొందరిని మళ్లీ బదిలీలు చేసింది. అందులో భాగంగా హైదరాబాదు ఐజీ కార్యాలయం ఆడిట్ విభాగంలో పనిచేస్తున్న ఫణిధర్ వరంగల్‌కు రానున్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈయన 1988 గ్రూపు-2 అధికారిగా ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు జిల్లాల రిజిస్ట్రారుగా చేసిన అనుభవం ఉంది. సోమవారం జిల్లా ఇన్‌ఛార్జి రిజిస్ట్రారు సుభాషిని నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు.

‘ఎమ్మెల్యే మాటలు వక్రీకరించడం సరికాదు’

వర్ధన్నపేట, న్యూస్‌టుడే: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మార్పీఎస్, ఏ, బీ, సీ, డీ వర్గీకరణ విషయంలో మాట్లాడిన మాటలను వక్రీకరించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడిన విషయం, పలు సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్న తీరుపై వివరణ ఇచ్చారు. రవీందర్, నిరంజన్, సమ్మయ్య, రవి, బాలకృష్ణ పాల్గొన్నారు.

104.8FM Warangal ఈ FM 104.8 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180620, 9000180623

సీకేఎం దారిలో ట్రాఫిక్ పద్మవ్యూహం!

నగరంలోని ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రి మార్గంలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఆదివారం ఆసుపత్రికి వెళ్తున్న ఆక్సిజన్ వాహనం ట్రాఫిక్‌లో చిక్కుకుంది. ఇరువైపులా ఉండే దుకాణాలతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మట్టెవాడ**

ఎర్రజెండాతోనే పేదలకు న్యాయం

రంగశాయిపేట, న్యూస్‌టుడే: ఎర్రజెండా న్యాయ పోరాటాలతోనే పేదల బతుకులు మారుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల పేర్కొన్నారు. ఆదివారం ఏసీరెడ్డినగర్‌లోని కుసుమ రఘునాథ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం శాఖ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కార్యదర్శిగా నాగపూరి వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. నాయకులు కొడాలి సదానందం, దుర్గయ్య, లక్ష్మి, రాధమ్మ, నీలమ్మ, యాకమ్మ పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక

ఖిలావరంగల్, న్యూస్‌టుడే: ఖిలావరంగల్ తూర్పుకోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీని ఆదివారం నియమించారు. స్థానిక పోచమ్మ దేవాలయం ఆవరణలో 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ- సురేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ కన్వీనర్‌గా బోగి సురేష్, సభ్యులుగా దూడయ్య, మహేష్, విజయ్, రమేశ్, జగదీష్, ఎల్లయ్య, వీరస్వామి, వీరన్న, చందర్, ఉమేష్, వాసుదేవ్, రాంబాబు, రాజ్‌కుమార్ తదితరులను ఎన్నుకున్నారు.

సీపీఆర్‌పై అవగాహన

విద్యానగర్, న్యూస్‌టుడే: ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హనుమకొండలోని ఏకశిల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఛాతీ మర్దన (సీపీఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ముందు కార్యక్రమం చేపట్టారు. గుండెపోటు వచ్చి పడిపోయిన వారిని రక్షించే పద్ధతి గురించి వైద్య నిపుణులు వివరించారు. తక్షణం చేయాల్సిన సీపీఆర్ విధానం గురించి అవగాహన కల్పించారు. గుండెపోటు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. కార్యక్రమంలో హాస్పిటల్ ఛైర్మన్ కర్ణాకర్‌రెడ్డి, వైద్యులు ఇక్బాల్, సంతోష్, అనిల్, లావణ్య, అనూష, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సంపేట: 99635 59929
కార్పొరేషన్: 98484 09191
వర్ధన్నపేట: 99896 42307
వరంగల్ ఈస్ట్: 97053 46535
(10 AM TO 1 PM)

నల్లబెల్లి, న్యూస్‌టుడే: నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో జాతీయరహదారి వెంట ఉన్న వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. **- ప్రేమ్, రుద్రగూడెం**

పరిశీలించి వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తాం.

- పద్మనాభస్వామి, పంచాయతీ కార్యదర్శి.

రహదారికి మరమ్మతులు

స్పందనకు వందనం

నల్లబెల్లి, న్యూస్‌టుడే: నర్సంపేట, అడవి మల్లంపల్లి గ్రామాల మధ్యనున్న జాతీయరహదారి పలు చోట్ల ధ్వంసమైంది. ఈ విషయాన్ని న్యూస్‌టుడే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా రహదారికి మరమ్మతులు చేయించారు. రహదారిపై గుంతలను పూడ్చివేయించారు.

మురుగుకాలువలు శుభ్రం

దుగ్గొండి: దుగ్గొండి మండలం గొల్లపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో మురుగుకాల్వల్లో చెత్తా చెదారం పేరుకుపోవడంతో దుర్గంధం వస్తోంది. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి పులి రఘుపతి దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ సిబ్బందితో మురుగు కాల్వలను శుభ్రం చేయించారు.

మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి పరామర్శ

కేవ్లానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భారాస నాయకులు

రాయపర్తి, న్యూస్‌టుడే: మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తండ్రి కేవ్లానాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మండలంలోని బాలాజీనగర్(టీ) తండాలో ఆదివారం ఆయన దశదినకర్మ వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి దయాకర్‌రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డిలు కేవ్లానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. భారాస నాయకులు సుధీర్‌రెడ్డి, అనిమిరెడ్డి, మధు తదితరులున్నారు.

గిర్మాజీపేట: శ్రీగోవిందరాజస్వామి రథసారధి వన్నాల పాపయ్య గత శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆలయ ప్రధానార్చకులు, కాంగ్రెస్ నాయకులు మీసాల ప్రకాశ్, జారతి రమేశ్ ఆదివారం పాపయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

ఎస్సార్‌నగర్‌లో యువకుల పరస్పర దాడి

ఎనుమాముల మార్కెట్, న్యూస్‌టుడే: మద్యం మత్తులో కొందరు యువకులు.. పరస్పరం దాడి చేసుకున్న ఘటన ఎనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సార్‌నగర్‌కు చెందిన మంచాల అర్జున్ శనివారం అర్ధరాత్రి పుట్టినరోజు వేడుకలను తన మిత్రులతో కలిసి జరుపుకొన్నారు. ఈక్రమంలో రోడ్డుకు అడ్డుగా ద్విచక్ర వాహనాలు నిలిపారు. దీంతో అదే ప్రాంతానికి చెందిన జీవన్, వినయ్, కల్యాణ్‌లు.. అర్జున్‌తో వాగ్వాదానికి దిగారు. ఈక్రమంలో అర్జున్, తన మిత్రులు కలిసి కర్రలతో జీవన్, వినయ్, కల్యాణ్‌లపై దాడి చేశారు. కొద్దిసేపటికి ఆ ముగ్గురు కలిసి.. కర్రలతో.. అర్జున్ ఇంటిపై దాడి చేసి తలుపులు, కిటికీలు ధ్వంసం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో.. యువకులందరూ.. 25ఏళ్లలోపు వారేనని.. ఇరువర్గాల్లో రౌడీషీటర్లు ఎవరూలేరని సీఐ స్పష్టం చేశారు.

నగరంలో తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు

వరంగల్‌లో ఎలక్ట్రానిక్ తూకం యంత్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: వరంగల్ నగరంలో మాంసం, చేపల విక్రయ కేంద్రాల్లో తూనికలు, కొలతల అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. తూనికలు కొలతల శాఖ వరంగల్ అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్.రాజేశ్వర్ పర్యవేక్షణలో వరంగల్, హనుమకొండలో వేర్వేరుగా తనిఖీ చేశారు. తూనికల అధికారి ఎండీ అజీజ్‌పాషా ఆధ్వర్యంలో వరంగల్ బృందం తనిఖీలు చేపట్టగా.. శ్రీలత ఆధ్వర్యంలో హనుమకొండ బృందం తనిఖీలు చేసింది. ఓ దుకాణంలో కిలో బాటు 700 గ్రాములు మాత్రమే ఉన్నట్లు తేలింది. వరంగల్ ప్రాంతంలో 15 దుకాణాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు 9 మందిపై కేసులు నమోదు చేసి రూ.8500 జరిమానా విధించారు. హనుమకొండ ప్రాంతంలో 20 దుకాణాల్లో తనిఖీలు చేపట్టి ఏడుగురిపై కేసులు నమోదు చేసి రూ.9500 జరిమానా విధించారు.

కనుల పండువగా బొడ్డెమ్మ వేడుకలు

నర్సంపేటలో మహిళలు

నర్సంపేట, న్యూస్‌టుడే: నర్సంపేటలోని 8వ వార్డులో ఆదివారం బొడ్డెమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళలు, యువతులు పుట్టమట్టితో బొడ్డెమ్మను తీర్చిదిద్ది పసుపు, కంకుమ, పూలతో అలంకరించారు. బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. కోలాటం వేశారు. బొడ్డెమ్మకు మంగళహారతి ఇచ్చి నిద్ర పుచ్చారు.

మహిళలకు బహుమతులు

రంగశాయిపేట: రంగశాయిపేటలో బొడ్డెమ్మ ఆడిన మహిళలకు బహుమతులు అందజేశారు. 42వ డివిజన్ పరిధిలోని బక్కివాడ, యాదవనగర్, చిన్నరోడ్డు, శంకేశివాడల్లో నిర్వహించిన బొడ్డెమ్మ నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు, యువతులకు స్థానికులైన తాళ్లపెల్లి అర్జున్‌గౌడ్, ఆరె కార్తీక్, బక్కి రంజిత్ ఆదివారం జ్ఞాపికలు అందించారు. మండల మొగిలి, చాపల నాగరాజు, కిషన్, సురేష్, రాకేష్, ఇంద్రసేన పాల్గొన్నారు.

నర్సంపేట నియోజకవర్గం

మొల్ల విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

నర్సంపేట, న్యూస్‌టుడే: రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్ల విగ్రహాన్ని నర్సంపేటలో ప్రతిష్ఠించాలని కుమ్మర ప్రజాపతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. నర్సంపేటలో ఆదివారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు నాగరాజు, మాధవశంకర్, మల్లయ్య, యాకయ్య, శోభన్‌కుమార్, రవి, ఎర్రయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను మెరుగుపర్చాలి

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపర్చాలని, నర్సంపేటను పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం పురపాలక అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బతుకమ్మ, దసరా పండగలను వైభవంగా నిర్వహించాలన్నారు. మార్కెట్ ఛైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సాంబయ్య, కౌన్సిలర్లు రాజేందర్, అంజలి, విజయ్, ఇన్‌ఛార్జి కమిషనర్ జోనా, ఏఈ రాజేశ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

‘ఎన్నికల హామీలను విస్మరించిన పాలకులు’

దుగ్గొండి, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పాలకులు విస్మరించారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు అన్నారు. తిమ్మంపేటలో ఆదివారం నిర్వహించిన గ్రామ మహాసభలో బాబు మాట్లాడారు. కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బోళ్ల సాంబయ్య, నాయకులు సుధాకర్, మొగిలి, సాంబయ్య, కోటి, జన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశ ప్రగతి

దుగ్గొండి, న్యూస్‌టుడే: మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని ప్రశాంతి మండల మహిళా సమాఖ్య ఏపీఎం రాజ్‌కుమార్ అన్నారు. దుగ్గొండిలో ఆదివారం మండల సమాఖ్య అధ్యక్షురాలు లలిత అధ్యక్షతన నిర్వహించిన మహాజనసభ సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. గ్రామ సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. సమాఖ్య కార్యదర్శి రజిత, కోశాధికారి సావిత్రి, సీసీలు బాబు, పద్మ, సంధ్యారాణి, వీవో అధ్యక్షులు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించకపోతే చర్యలు తప్పవు

చెన్నారావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

నర్సంపేట, న్యూస్‌టుడే: వయోవృద్ధుల పోషించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డి అన్నారు. నర్సంపేటలో ఆదివారం నిర్వహించిన వయోవృద్ధుల, విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ సభ్యులు, కుమారులు, కుమార్తెలు వృద్ధులకు ఇబ్బందులు కలిగిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నాయకులు లింగయ్య, జగన్మోహన్‌రెడ్డి, ఈశ్వరమూర్తి, ఎంవీ రామారావు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: వయోవృద్ధుల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చెన్నారావుపేటలో ర్యాలీ నిర్వహించారు. కమిటీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సాంబయ్య, సభ్యులు మల్లయ్య, కుమారస్వామి, సాంబయ్య, కృష్ణయ్య, అనంతరెడ్డి పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, న్యూస్‌టుడే: హనుమకొండలోని ప్రైవేటు వేడుకల మందిరంలో కియో జపాన్ సంస్థ బాధ్యుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. నర్సంపేట షిటోకాన్ జపాన్ కరాటే డు ఇండియా హంబు సంస్థ విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించినట్లు ఆ సంస్థ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ షిహన్ భవానిచంద్ తెలిపారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

నెక్కొండ, న్యూస్‌టుడే: నెక్కొండలో హనుమాన్‌నగర్‌లోని ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని కాలనీ వాసులు తెలిపారు. గతంలో మాజీ సర్పంచి ఆ ప్రాంతంలో బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ తొలగించి కబ్జా చేశారన్నారు. దీనిపై పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

రైతుల అభ్యున్నతే సహకార సంఘం లక్ష్యం

మాట్లాడుతున్న ఓడీసీఎంఎస్ ఛైర్మన్ రామస్వామినాయక్

ఖానాపురం,న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే సహకార సంఘం లక్ష్యమని ఓడీసీఎంఎస్ ఛైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. ఖానాపురంలో ఆదివారం నిర్వహించిన ఏఎంసీ సాధారణ మహాజనసభలో ఆయన మాట్లాడారు. సంఘంలోని 302 మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. అక్టోబరు 15 వరకు కొత్త రైతులకు రుణాలు ఇస్తామన్నారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ హరిబాబు మాట్లాడుతూ రూ.4 కోట్లతో నర్సంపేట మార్కెట్‌లో అభివృద్ధి పనులు చేపట్టామని, రెండు మాసాల్లో ఖానాపురం ఉపకేంద్రంలో సీసీ పనులు, వేబ్రిడ్జి, గద్దెలకు మరమ్మతులు చేస్తామన్నారు. ఇటీవల పదవీ కాలం ముగిసిన ప్రజాప్రతినిధులను, ఏఎంసీ వైస్ ఛైర్మన్ను సభ్యులు సన్మానించారు.

పట్టణ తాపీ మేస్త్రీల సంఘం కమిటీ ఎన్నిక

రామన్నపేట, న్యూస్‌టుడే: వరంగల్ పట్టణ గృహనిర్మాణ తాపీ మేస్త్రీల సంఘం కమిటీ రామన్నపేటలోని సంఘం భవనంలో ఉత్కంఠగా సాగాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు ఓట్ల లెక్కింపు జరిగింది. పట్టణ గృహ నిర్మాణ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడిగా దుబ్యాల రాజయ్య, కార్యదర్శిగా లింగయ్య, ఉపాధ్యక్షులుగా అందుగుల శ్రీనివాస్, మల్లేశం ఎన్నికయ్యారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డా.కృష్ణారావు

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్యశాఖలో కార్యక్రమ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డా.కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ ఉస్మానియా వైద్య కళాశాలలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా డా.పి.నరహరి, డా.లాలు ప్రసాద్, కోశాధికారిగా డా.రావుఫ్, నలుగురు ఉపాధ్యక్షుల్లో రెండో వ్యక్తిగా డా.కృష్ణారావు ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి చర్చి ప్రారంభ వేడుకలు

లేబర్‌కాలనీ, న్యూస్‌టుడే: వరంగల్ క్రిస్టియన్‌కాలనీ సెంటినరీ బాప్టిస్టు చర్చి ప్రాంగణంలో పాత చర్చి ఉండగా, నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవం మూడురోజుల పాటు నిర్వహించనున్నారు. చర్చి కమిటీ అధ్యక్షుడు పీఆర్ సాల్మన్, కార్యదర్శి కొల్లూరి రాజ్‌కుమార్, కోశాధికారి కవిరాజ్‌తోని తెలిపిన ప్రకారం.. సోమవారం నుంచి బుధవారం వరకు వేడుకలు జరగనున్నాయి.

ఉమ్మడి జిల్లాస్థాయి కుస్తీ పోటీలు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో చేపట్టిన ఉమ్మడి జిల్లాస్థాయి కుస్తీ(రెజ్లింగ్) ఎంపిక పోటీలు ఆదివారం హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. అండర్-14, 17 విభాగంలో జరిగిన పోటీలకు ఉమ్మడి జిల్లాకు చెందిన 120 బాలబాలికలు హాజరయ్యారు. ప్రతిభ ఆధారంగా ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు. హనుమకొండ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దస్రునాయక్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ సంఘం కార్యదర్శి మహ్మద్ కరీం, డీఎస్ఏ కోచ్ రాజు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు రవీందర్, జ్యోతి, ముఖర్జీ, లావణ్య, సుజాత పాల్గొన్నారు.



సంవత్సరీకములు

స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర భాద్రపద బహుళ చతుర్దశి
01.10.2024 మంగళవారం రోజున ఊన ఆబ్దికము
02.10.2024 బుధవారం రోజున సంవత్స రీకము
03.10.2024 గురువారం రోజున ప్రథమ ఆబ్దికము
ఈ కార్యక్రమములు మా నివాస గృహమున జరుపబడును
కనుక తెలియ పరచడమవుతున్నది.

ఇట్లు : కుటుంభ సభ్యులు
భార్య: అల్లూరు సుభద్రా దేవి(కొమరగిరి)
ఏకేఎం అనిల్ కుమార్ - సారిక శర్మ
కనక మానస - కస్తూరి సాయి గిరిధర్
శైలజ రాణి - పరిటాల సుబ్బా రావు
ఏఎన్ఎస్ ప్రసాద్ - అనూరాధ
కిరణ్ కుమార్, మనుమలు, మనుమరాళ్ళు

కీ॥శే॥ అల్లూరు రంగా రావు గారు
జననం:20.06.1942 మరణం:15.10.2023

12-13-1157, Sashank Residency, Flat no 405, St no 11, Tarnaka, Hyd- 17
Mobile: 9246277475, 9849874875, 8618179849

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 8008001791

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 8008014568